# పంటల బీమా

EMPTY PAGE

# పంటల బీమా

## "ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన"

భారత ప్రభుత్వము సరికొత్త పంటల బీమా పథకం "ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన" (PMFBY) పేరుతో ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటనష్టం జరిగినపుడు రైతును ఆర్థికంగా ఆదుకొనుటకు, రైతులకు మరిన్ని స్నేహపూరితమైన ప్రయోజనాలు కలిగే అంశాలు జోడించి దేశవ్యాప్తంగా ఖరీఫ్ 2016 నుండి పటిష్టంగా అమలు చేయుట జరుగుచున్నది.

రైతుకు ప్రీమియం భారాన్ని అతి తక్కువగా నిర్ణయించడం ఈ పథకంలోని ముఖ్యమైన మార్పు

ఈ కొత్త పథకం క్రింద ఖరీఫ్ కాలంలో సాగు చేయు ఆహార మరియు నూనెగింజల పంటలన్నింటికి రైతు కట్టవలసిన ప్రీమియాన్ని, అతి తక్కువగా 2% మరియు రబీ పంటకాలమునకు రైతు కట్టవలసిన ప్రీమియం 1.5% మాత్రమే. సాంవత్సరిక వాణిజ్య మరియు ఉద్యానవన పంటలకు రైతు కట్టవలసిన ప్రీమియం 5% వరకు వుంటుంది. మొత్తం ప్రీమియంలో రైతు కట్టగా మిగిలిన ప్రీమియాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమానంగా భరిస్తాయి. (50:50)

రైతు కట్టవలసిన ప్రీమియం తక్కువగా వుండటంవలన రైతుకు పడే ఆర్థిక భారం తగ్గుతుంది, ఇది అన్ని జిల్లాలకు సమానంగా ఉండుటవలన రాష్ట్ర ప్రభుత్వ ప్రీమియం రాయితీ భారం పెరుగుతుంది.

### ఈ పథకంలోని కొన్ని ప్రధాన అంశాలు :

- రైతు స్నేహపూరిత ప్రాధాన్యతగా అత్యల్ప ప్రీమియం రైతు నుండి స్వీకరించబడును.
- ప్రతీ జిల్లాలో ప్రధాన పంటను గ్రామం ఒక బీమా యూనిట్‌గా అమలు చేయబడును.
- ఆహార పంటలు మరియు నూనెగింజల పంటలకు రైతు కట్టవలసిన ప్రీమియం ఖరీఫ్‌లో 2%, రబీలో 1.5% మాత్రమే. సాంవత్సరిక మరియు వాణిజ్య పంటలకు రైతు కట్టవలసిన ప్రీమియం అత్యధికంగా 5% మాత్రమే. రైతు కట్టగా మిగిలిన మొత్తం ప్రీమియాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమానంగా భరిస్తాయి.
- వడగండ్ల వాన మరియు పంటకోతల అనంతరం జరిగే పంటనష్టంతోపాటుగా పంట ముంపుకు గురై నష్టం వాటిల్లే సందర్భంలో కూడా ఈ పథకం పరిహారం చెల్లించబడుతుంది.
- పంట విస్తీర్ణం / దిగుబడి అంచనా వేసి తద్వారా బీమా పరిహారం చెల్లించుటకు అభివృద్ధి చేసిన సాంకేతిక పరిజ్ఞానం వినియోగించబడును.
- పంట మధ్యకాలంలో నష్టపోయిన యెడల అంచనా వేసిన పరిహారంలో 25% రైతుకు ముందస్తుగా చెల్లించబడును. మిగిలిన పరిహారం పంట కోతలు అనంతరం చెల్లించబడుతుంది.
- ప్రాంతీయ విపత్తులవల్ల జరిగే పంటనష్టం అనగా వడగండ్ల వాన వలన, పంటకోత అనంతరం ధాన్యం కల్లంలో వుండగా జరిగే నష్టంతోపాటు పంటకోత దశలో అధిక వర్షములు, వరదలు వలన పంట ముంపుకు గురయి నష్టం వాటిల్లే సందర్భంలో కూడా రైతువారీగా పంట నష్టాన్ని అంచనా వేసి బీమా పరిహారం చెల్లించబడుతుంది.

- ★ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడానికి ఈ పథకంలో పెద్ద పీట వేయబడింది. అనగా శాటిలైట్ ఇమేజెస్, డ్రోన్స్, మొబైల్ ఫోన్ కెమెరా సౌకర్యం కలిగినవి, పంటకోతల ప్రయోగాల ద్వారా విస్తీర్ణ అంచనా, పంట ఆరోగ్య స్థితి, మరియు దిగుబడి అంచనాలతో రైతులకు వేగంగా నష్టపరిహారం చెల్లించే విధానం అమలు చేయబడుతుంది..
- ★ సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన పెట్టుబడికి అయ్యే ఖర్చే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 50:50 నిష్పత్తిలో ఇస్తారు.

**ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంను అమలు చేయుటకు ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలను 2 క్లస్టర్లుగా ఈ క్రింది విధంగా విభజించటం జరిగినది.**

| క్లస్టర్ - 1 | క్లస్టర్ - 2 |
|---|---|
| శ్రీకాకుళం | విజయనగరం |
| తూర్పుగోదావరి | విశాఖపట్నం |
| గుంటూరు | పశ్చిమగోదావరి |
| ప్రకాశం | కృష్ణా |
| నెల్లూరు | వై.యస్.ఆర్. కడప |
| అనంతపురం | కర్నూలు |
| చిత్తూరు | |

ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకము ఖరీఫ్ 2017లో అమలు చేయుటకు క్లస్టర్-1ను వ్యవసాయ బీమా కంపెనీ (ఎఐసి)ని మరియు క్లస్టరు -2ని నిర్వహించుటకు ఐసిఐసిఐ-లాంబార్డ్ కంపెనీని ఎంపిక చేయబడినవి.

## వాతావరణ ఆధారిత పంటల బీమా పథకము :

ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం మాదిరిగానే "వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం"లో కూడా కట్టవలసిన రైతు ప్రీమియం ఖరీఫ్‌లో 2%, రబీలో 1.5% మాత్రమే. ఈ పథకంలో పంట దిగుబడి ఆధారంగా కాకుండా వాతావరణ అంశాలైన వర్షపాతము, ఉష్ణోగ్రత, గాలిలో తేమ, గాలి ఉధృతి మొదలగు అంశాలలో వచ్చే వ్యత్యాసముల ఆధారంగా బీమా పరిహారం లెక్కించబడుతుంది.

### వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం క్రింద 2017-18 సం॥లో అమలు చేయుటకు ప్రతిపాదించిన పంటలు

| సీజను | పంటలు | జిల్లాలు |
|---|---|---|
| ఖరీఫ్ 2016 | వేరుసెనగ | కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు |
| | ప్రత్తి | గుంటూరు, ప్రకాశం |
| | మిరప | గుంటూరు |
| | ఆయిల్‌పామ్ | పశ్చిమగోదావరి, తూర్పు గోదావరి |
| | బత్తాయి | కడప, అనంతపురం |
| | టమోట | చిత్తూరు, ప్రకాశం, కర్నూలు |

ఖరీఫ్ 2017లో ఈ పథకమును అమలు చేయుటకు హెచ్‌డిఎఫ్‌సి-ఇఆర్‌జిఓ అను కంపెనీని ఎంపిక చేయడం జరిగినది.

## యూనిఫైడ్ ప్యాకేజి ఇన్స్యూరెన్స్ స్కీమ్ (UPIS) :

★ ఈ పథకంలో పంటల బీమాతో పాటు రైతు కుటుంబానికి సమగ్ర బీమా రక్షణ కల్పించడం.

★ ఈ పథకంలో పంటల బీమాతో పాటు రైతుకు జీవిత బీమా, ప్రమాద బీమా, ప్రమాద వశాత్తూ రైతు చనిపోతే రైతు పిల్లల చదువు కొరకు, ఇంటి సామగ్రి బీమా/వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టరు, గృహోపకరణాలు మొ॥ 7 అంశాలు ఈ బీమా పరిధిలోకి వస్తాయి.

★ రైతులు పంట బీమాతోపాటు పైన తెలిపిన 6 అంశాలలో రెండింటిని ఎంపిక చేసుకొని బీమా పొందవచ్చు.

★ మన రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా "శ్రీకాకుళం జిల్లా"ను ఈ పథకం క్రింద 2017 సం॥ లో ఎంపిక చేయబడింది.

★ ఈ పథకమును అమలు చేయుటకు హెచ్‌డిఎఫ్‌సి-ఇఆర్‌జిఓ వ్యవసాయ బీమా కంపెనీని ఎంపిక చేయబడినది.

★ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పిఎంఎఫ్‌బివై), వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం మరియు అదనపు బీమా ప్యాకేజీ (యుపిఐఎస్) అమలు కొరకు రాష్ట్రప్రభుత్వ ఆమోదం కొరకు ప్రతిపాదన పంపబడినవి.

❖ ❖ ❖

EMPTY PAGE